# బి.ఏ., బి.కాం., బి.యస్‌సి., తదితర ప్రోగ్రాములు

## అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్-1

## కోర్సు-1 : ప్రాచీన తెలుగు కవిత్వం

యూనిట్ల సంఖ్య: 5 పీరియడ్ల సంఖ్య: 60

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ప్రాచీన తెలుగుసాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగుసాహిత్యంలో ఆది కవినన్నయ కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు.

2. శివకవుల కాలంనాటి మతపరిస్థితులను, భాషావిశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు.

3. తిక్కన భారతంనాటి మత, ధార్మిక పరిస్థితులను, తిక్కన కవితాశిల్పాన్ని, నాటకీయతను అవగాహన చేసుకోగలరు.

4. ఎఱ్ఱన సూక్తివైచిత్రిని, ఇతిహాస కవిత్వంలోని విభిన్న రీతులపట్ల అభిరుచిని పొందగలరు. శ్రీనాథుని కాలం నాటి కవితావిశేషాలను, మొల్ల కవితా విశిష్టతను గుర్తించగలరు.

5. తెలుగు పద్యం స్వరూప-స్వభావాలను, సాహిత్యాభిరుచిని పెంపొందించుకుంటారు. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాన్ని, రచనల మెళకువలను గ్రహించగలరు.

# <u>పాఠ్య ప్రణాళిక</u>

యూనిట్–I

రాజనీతి – నన్నయ

మహాభారతం–సభాపర్వం–ప్రథమాశ్వాసం–(26–57 పద్యాలు)

యూనిట్–II

దక్షయజ్ఞం – నన్నెచోడుడు

కుమారసంభవం–ద్వితీయాశ్వాసం–(49–86 పద్యాలు)

యూనిట్–III

ధౌమ్య ధర్మోపదేశము – తిక్కన

మహాభారతం–విరాటపర్వం–ప్రథమాశ్వాసం–(116–146) పద్యాలు

యూనిట్–IV

పలనాటి బెబ్బులి

– శ్రీనాథుడు (పలనాటి వీరచరిత్ర–ద్విపద కావ్యం పుట 108–112

'బాలచంద్రుడు భీమంబగు సంగ్రామం బొనర్చుట.. (108)..

..... వెఱగంది కుంది' (112) సం. అక్కిరాజు ఉమాకాంతం

ముద్రణ.వి.కె.స్వామి, బెజవాడ 1911.

యూనిట్–V

సీతారావణ సంవాదం – మొల్ల

రామాయణము–సుందరకాండము–(40–87 పద్యాలు)

❖ **వ్యాకరణం**

సంధులు: ఉత్వ, త్రిక, ద్రుతప్రకృతిక, నుగాగమ,ద్విరుక్తటకారాదేశ, యణాదేశ, వృద్ధి, శ్చుత్వ, జశ్త్వ, అనునాసిక సంధులు.

సమాసాలు: అవ్యయీభావ, తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

అలంకారాలుః

అర్థాలంకారాలు ః ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, అర్థాంతరన్యాస, అతిశయోక్తి.

శబ్దాలంకారాలు ః అనుప్రాస (వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస లాటానుప్రాస, అంత్యానుప్రాస)

ఛందస్సు

వృత్తాలు: ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము;

జాతులు : కందం, ద్విపద; ఉపజాతులు : ఆటవెలది, తేటగీతి, సీసం మరియు ముత్యాలసరాలు

**ఆధార గ్రంథాలు:**

1. శ్రీమదాంధ్ర మహాభారతము : సభాపర్వము–తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
2. శ్రీమదాంధ్ర మహాభారతము : విరాటపర్వము–తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
3. కుమార సంభవం – నన్నెచోడుడు
4. పలనాటి వీరచరిత్ర – శ్రీనాథుడు
5. రామాయణము – మొల్ల

❖ **సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన మొదలైన ప్రసిద్ధ కవుల పాఠ్యాంశేతర పద్యాలను ఇచ్చి, విద్యార్థులచేత సమీక్షలు రాయించడం; ఆయా పద్యాల్లోని యతిప్రాసాది ఛందోవిశేషాలను గుర్తింపజేయడం.
2. విద్యార్థులచేత పాఠ్యాంశాలకు సంబంధించిన వ్యాసాలు రాయించడం (సెమినార్/అసైన్‌మెంట్)
3. ప్రాచీన పాఠ్యాంశాలలోని సమకాలీనతను గూర్చిన బృంద చర్చ, ప్రాచీన సాహిత్యాన్ని నేటి సామాజిక దృష్టితో పునర్మూల్యాంకనం చేయించడం.
4. చారిత్రిక, సాంస్కృతిక అంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.
5. వ్యక్తిగత/బృంద ప్రాజెక్టులు చేయించడం. ప్రశ్నాపత్ర నిర్మాతలకు సూచనలు ప్రతిపదార్థ పద్యాలు, కంఠస్థ పద్యాలు “రాజనీతి, దక్షయజ్ఞం, ధౌమ్య ధర్మోపదేశం, సీతారావణ సంవాదం” అనే నాలుగు పాఠ్యాంశాల నుండి మాత్రమే ఇవ్వాలి.

**ప్రశ్నాపత్ర నమూనా**

| | | |
|---|---|---|
| అ. ప్రతిపదార్థ పద్యాలు–(అంతర్గత ఛాయిస్) | (2–1) | 1×8=8 మా |
| ఆ. కంఠస్థ పద్యం–(అంతర్గత ఛాయిస్) | (2–1) | 1×3=3 మా |
| ఇ. సందర్భ వాక్యాలు– | (6–4) | 4×3=12 మా |
| ఈ. సంగ్రహ సమాధాన ప్రశ్నలు | (6–4) | 4×3=12 మా |
| ఉ. వ్యాస ప్రశ్నలు (అంతర్గత ఛాయిస్) | (6–3) | 3×8=24 మా |
| ఊ. వ్యాకరణం–సంధులు | (6–4) | 4×1=4 మా |
| సమాసాలు | (6–4) | 4×1=4 మా |
| అలంకారాలు | (2–1) | 1×4=4 మా |
| ఛందస్సు | (2–1) | 1×4=4 మా |